W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-4-2025



జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే సన్న బియ్యం లక్ష్యం

07



02

## రాజీవ్ యువ వికాసం ..

# నిరుద్యోగులకు ఆర్థిక స్థిరత్వం

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..
- యువ వికాసం దరఖాస్తులకు ఏప్రిల్ 14 గడువు
- యూనిట్ల మంజూరులో పారదర్శకత బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు
- రేషన్ షాపుల్లో నాణ్యమైన బియ్యం రీ-వెరిఫికేషన్ చర్యలు



# నిజాంలకు బుద్ధి చెప్పిన ధీరుడు

- సామాన్యుడి నుండి రాజుగా ఎదిగిన అపూర్వ శౌర్య వీరుడు
- భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- ఘనంగా పాపన్న 315వ వర్ధంతి
- భాజపా నాయకుల ఘన నివాళి

08



## ఎల్ఆర్ఎస్ 2020లో తాజా మార్పులు

గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 131, 135 (2020) మరియు 28 (2025)ల ప్రకారం, ఎల్ఆర్ఎస్ 2020 అమలులో రూల్ 8(సి) ను కొత్తగా చేర్చింది. దీని ప్రకారం, 31.03.2025లోపు రెగ్యులరైజేషన్ చార్జీలు లేదా ప్రో-రాటా ఓపెన్ స్పేస్ చార్జీలను చెల్లించిన వారికి 25% రాయితీ వర్తించనుంది. అయితే, గడువు ముగిసిన తర్వాత చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తించదని స్పష్టం చేసింది.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

- రాయితీ గడువు ఏప్రిల్ 30 వరకు
- అనధికృత స్థల విభజనలకు ప్రభుత్వం ఊరట
- 25% రాయితీ గడువు పొడిగింపు
- నకిలీ లేఅవుట్లకు లబ్ధి, ప్రభుత్వ తాజా జీవో వివరాలు ఇవే!

తెలంగాణ ప్రభుత్వం అనధిక్ర తంగా విభజించిన స్థలాల లేఅవుట్ల సమస్యను పరిష్కరిం చేందుకు తీసుకొచ్చిన "లేఅవుట్ రెగ్యుల రైజేషన్ స్కీమ్" (ఎల్ఆర్ఎస్) 2020పై కీలక నిర్ణ యం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ చెల్లింపులపై 25% రాయితీ పొందేందుకు గడువు మార్చి 31, 2025 తో ముగియగా, తాజాగా విడుదలైన జీవో నం. 182 ద్వారా ఈ గడువును ఏప్రిల్ 30, 2025 వరకు పొడిగించింది. మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఈ మార్పులను అధికారికంగా ప్రకటించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో లబ్ధిదారులకు మరో అవకాశం లభించనుంది.

05

ఖమ్మం - మహా

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధి పరంగా కీలక నిర్ణయం తీసుకుంది. అనధికృత స్థల విభజనలను క్రమబద్ధీకరించేందుకు ప్రవేశపెట్టిన "లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్" 2020 చట్టంలోని నిబంధనలను సవరించింది. ముఖ్యంగా, ఎల్ఆర్ఎస్ చెల్లింపులపై 25% రాయితీ పొందేందుకు గతంలో నిర్ణయించిన మార్చి 31, 2025 గడువును ఏప్రిల్ 30, 2025 వరకు పొడిగించింది.ఈ విషయంపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %డ% అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జీవో నం. 182ని ఏప్రిల్ 2, 2025న విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ఎల్ఆర్ఎస్ రుసుములు చెల్లించాల్సిన వారందరికీ మరికొంత సమయం లభించనుంది.

FOLLOW: @ANNTELUGU
3-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక



# రాజీవ్ యువ వికాసం .. నిరుద్యోగులకు ఆర్థిక స్థిరత్వం

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.. యువ వికాసం దరఖాస్తులకు ఏప్రిల్ 14 గడువు**

**యూనిట్ల మంజూరులో పారదర్శకత బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు**

**రేషన్ షాపుల్లో నాణ్యమైన బియ్యం రీ-వెరిఫికేషన్ చర్యలు**

**మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, ఏప్రిల్ 2, మహా:** రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థిక స్థిరత్వం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఏప్రిల్ 14 లోగా ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని, వీటి మంజూరులో పూర్తిగా పారదర్శకత పాటిస్తామని వెల్లడించారు. రేషన్ షాపుల్లో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న రకం బియ్యం అందించాల్సిందిగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సరఫరాలో అక్రమాలు జరగకుండా నిరంతర నిఘా పెట్టామని, నాణ్యమైన బియ్యం అందకపోతే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ డీలర్లకు రీ-వెరిఫికేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్ల పనితీరును పునః సమీక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. నాణ్యత లేని బియ్యం సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదా రులకు అక్కర్లేని ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రేషన్ షాపులో సరఫరా నిఘా పెంచామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మీ, మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులకు 14 గడువు

రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా అభ్యర్థులు ఏప్రిల్ 14లోగా ఆన్‌లైన్‌లో లేదా ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తహసీల్దార్‌లకు తగిన ఆదేశాలు ఇచ్చామని, మూడు రోజుల్లో సర్టిఫికెట్లు అందజేయాల్సిందిగా ఆదేశించామని పేర్కొన్నారు.

## బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు

మండల, గ్రామ జనాభా ఆధారంగా యూనిట్లు కేటాయిస్తున్నామని, ఎంపిక ప్రక్రియలో పూర్తిగా పారదర్శకత పాటిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. స్క్రూటినీ కోసం నిపుణులను నియమించినట్లు తెలిపారు. బ్యాంకులు లింకేజీ రుణాలను నిర్దిష్టంగా మంజూరు చేయాలని ఆదేశించామని, రుణాల మంజూరుకు ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి..

**ఖమ్మం, ఏప్రిల్ -02, మహా:** యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ను మంచి కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ తో ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలని అన్నారు.

# రేషన్ షాపుల వద్ద మోడీ ఫోటో ఏర్పాటు చేయండి

**ఖమ్మం, ఏప్రిల్ 2:మహా:** రాష్ట్రంలోని రేషన్ షాపుల వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను కోరారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించేందుకు ఈ చర్య తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కలెక్టర్‌ను కలిశారు. ఆయనను శాలువాతో సన్మానించి, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుతున్న సన్న బియ్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, దీనిని నిలువరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం

రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూ జేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. మంచి సూచన చేశారంటూ టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. నిరుద్యోగులకు ఉద్దేశించిన పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వటం సముచితమన్నారు. జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని, అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేస్తారన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేలా చూస్తామన్నారు.

## హెచ్ సి యు భూములను కాపాడండి: ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం - మహా:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు)భూములను వేలం వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను వెంటనే నిలువరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావులు కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ రవిచంద్ర,విప్ దామోదర్ రావులు బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యారు.హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విలువైన భూములలో 400 ఎకరాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఎంపీలు మంత్రికి వివరించారు.ఈ భూములలో చెరువులు,కుంటలతో పాటు అరుదైన వృక్ష జాతులు,జింకలు, నెమళ్లు, సరీసృపాలతో జీవ వైవిధ్యం నెలకొని ఉందని,పరిసర ప్రాంతాల వారికి స్వచ్ఛమైన సహజవాయువు దొరుకుతున్నదన్నారు.ఎంతో విలువైన,తమ యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు గాను ఉన్న ఈ భూములను వేలం వేయకుండా నిలువరించాలని కోరుతూ విద్యార్థులు, మేధావులు ఆందోళన బాట పట్టిన విషయాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావులు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తెచ్చారు.మంత్రి వెంటనే స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎంపీలకు హామీనిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీల వెంట రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,బీఆర్ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,తుంగబాలు, సెంట్రల్, ఉస్మానియా యూనివర్సిటీలకు చెందిన పలువురు విద్యార్థి నాయకులు ఉన్నారు.

## అడవులను పరిరక్షించడం సమష్టి బాధ్యత: ఎమ్మెల్యే జారె



**చండ్రుగొండ, ఏప్రిల్ 2:మహా:** జనవరి 29, 2024న చండ్రుగొండ మండలంలోని మద్దుకూరు గ్రామ సమీపంలో జరిగిన ఎలుగుబంటి దాడిలో గాయపడిన నల్లమోతు రామారావు, కంచర్ల తిరుపతులకు మంగళవారం నష్టపరిహార చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడవులను పరిరక్షించడం సమష్టి బాధ్యత అని, మన ఊర్ల పరిసరాల్లో అడవి జంతువులు నీటి కోసం వచ్చే అవకాశం ఉండటంతో వాటిని హానిచేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.అడవి జంతువులను వేటాడితే కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరిస్తూ, విద్యుత్తు తీగలు అమర్చడం వంటి చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తాయని వివరించారు. అలాగే, అడవులకు నిప్పు పెట్టడం వల్ల అనేక జీవులు నిరాశ్రయమవుతాయని, మానవతా దృక్పథంతో అడవులను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిహెచ్ ఎల్లయ్య, సెక్షన్ ఆఫీసర్ ఎస్ ఎల్ అమరేందర్ సింగ్, బీట్ ఆఫీసర్లు భాస్కర్, రామకృష్ణ, స్వాతి పాల్గొన్నారు.

## కూసుమంచిలో రామాలయంకు మిల్లు యజమాని విరాళం



**కూసుమంచి, ఏప్రిల్ 1, మహా:** మండల కేంద్రంలోని కూసుమంచి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం నిర్మాణానికి స్థానిక శ్రీవెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని అర్థిక విరాళం చేశారు. కూసుమంచి గ్రామంలో భారీ వ్యయంతో రామాలయంను పునఃనిర్మాణం చేస్తుండగా, ఆలయ నిర్మాణానికి భక్తులు, వ్యాపారులు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్నారు. అందులో భాగంగానే కూసుమంచి గ్రామంలోని ఎస్బీఐ బ్యాంక్ వెనుక ఉన్న శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని, నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ బోనగిరి రాజేష్ రామాలయం నిర్మాణానికి రూ.2లక్షలను విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ కి బుధవారం ఆ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు చెన్నా మోహన్, బారీ వీరభద్రంవెంకటమ్మ, బెల్లంకొండ వెంకన్న, నాగులు, వి.వెంకన్న, నాగిరెడ్డి తదితరులు.





# హెచ్‌సీయూ భూముల వేలంపై విద్యార్థుల గగ్గోలు

### ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

**ఖమ్మం , ఏప్రిల్ 2, మహా:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపై విద్యార్థులు ఆగ్రహావేశాలతో రగిలిపోతున్నారు. ప్రభుత్వ అభివృద్ధి ముసుగులో కార్పొరేట్ సంస్థలకు భూములను అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, పది రోజులుగా నిరసనలు కొనసాగుతున్నాయి. శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, అనేక మందిని అరెస్టు చేయడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని పిడిఎస్‌యూ నాయకులు మండిపడుతున్నారు.

**భూముల వేలంపై ఉద్ధృత నిరసనలు**

హెచ్‌సీయూ పరిధిలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వేలాన్ని వ్యతిరేకిస్తూ పలుదినాలుగా నిరసనలు కొనసాగిస్తున్నప్పటికీ, ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. విద్యార్థుల ఆందోళనలు పెరిగే కొద్దీ ప్రభుత్వం ఆందోళనలను అణచివేయడానికి బలప్రయోగానికి దిగడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

**లాఠీచార్జ్ - పోలీసుల అరాచకం**

మంగళవారం రాత్రి విద్యార్థుల నిరసన మరింత ఉధృతమవుతుండగా, పోలీసులు విద్యార్థులపై లాఠీ-చార్జ్‌కు పాల్పడ్డారు. అమ్మాయిలను, అబ్బాయిలను తారతమ్యమేమీ లేకుండా కొట్టి, జుట్టు పట్టుకుని లాక్కెళ్లిన దృశ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రశ్నించేవిగా మారాయి. పలు ప్రాంతాల్లో విద్యార్థులపై పిడిగుద్దులు గుద్దుతూ, వ్యాన్లలో ఎక్కించి బలవంతంగా తరలించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనలపై విద్యార్థి సంఘాలు, మేధావులు, రాజకీయ పార్టీలు తీవ్రంగా స్పందిస్తున్నాయి.

**పిడిఎస్‌యూ ఉద్యమ బాట**

పి.డి.ఎస్.యూ నేతలు విద్యార్థులపై దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. "ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోంది. హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోంది. భూముల వేలాన్ని నిలిపివేయకుంటే సీఎం నివాసాన్ని ముట్టడించేందుకు వెనుకాడమని" పి.డి.ఎస్.యూ జాతీయ నాయకులు నామాల అజాద్ హెచ్చరించారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 2, మహా:** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని లింగారం తండా గ్రామపంచాయతీలో ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేని శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ సర్పంచులు వడిత్య రామ్మూర్తి, చాట్ల పరుశురాం, బానోతు నాగేశ్వరరావు, బానోతు వీరబాబు, కాంగ్రెస్



పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు వేణు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రవి నాయక్, వద్యా బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి పొంగులేటి దంపతులు

**ఖమ్మం - మహా:** శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. మంత్రి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు, ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచన మండపంలో మంత్రి దంపతులకు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, స్వామివార్ల ఫొటోను అందజేశారు.

## యూనివర్సిటీ భూముల వేలం రద్దు చేయాలి



**ఖమ్మం - మహా:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన 400 ఎకరాల భూముల వేలం పాటను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో సీపీఎం నాయకులు, విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ సుందరయ్య భవన్ నుండి సరిత క్లినిక్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేసి, భూముల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని, అరెస్టయిన నేతలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్య వ్యతిరేకమని, విద్యార్థులపై అక్రమ కేసులు వేసి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నదని విమర్శించారు. విశ్వవిద్యాలయ భూములు భవిష్యత్ తరాలకు అవసరమని, అవి కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం సమంజసం కాదని హితవు పలికారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో, యూనివర్సిటీ భూముల్లో వసతిగృహాలు, కొత్త కోర్సులు, పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిందిపోయి, ప్రభుత్వమే వేలం వేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులు ప్రశ్నిస్తే అరెస్టులు, నిరసనలను అణచివేయడం తగదని, ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే దీర్ఘకాల ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, బండి పద్మ, నందిపాటి మనోహర్, ఎస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎస్.కే. బషీరుద్దీన్, పార్టీ టౌన్ కార్యదర్శులు, కార్పొరేటర్లు, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థి సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



**మధిర ఏప్రిల్ 2 మహా:** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం మధిర మండలం తొర్లపాడు గ్రామం నందు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభ పంపిణీ చేశారు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి మల్లు భట్టి విక్రమార్క అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ తొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాశీబోయిన లక్ష్మణ్ రాజు వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు బొబ్బిల వీర వెంకయ్య కాశీబోయిన శేషు కుమార్ వేల్పుల సాంబయ్య వేల్పుల సత్యనారాయణ షేక్ వుద్దండు రామకృష్ణ పెసరమల్లి వెంకటేష్ ఐలపోగు దాసు కాటయ్య నాగేశ్వరావు కాశిపోయిన కొండయ్య మాధవరావు పాల్గొన్నారు.

## బంజారాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరించకూడదు

**ఖమ్మం - మహా:** లంబాడీ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన, గిరిజన సంఘాలు సంయుక్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్‌ను లక్ష్మీదేవిపల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అక్రమ అరెస్టులతో గిరిజన ఉద్యమాలను ఆపలేరని వెంకటేష్ నాయక్ విమర్శించారు. బంజారాల హక్కులను హరిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. బంజారాల శ్రేయస్సు కోసం మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ నేతృత్వంలో, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బంజారాలు తెలంగాణలో గిరిజనుల్లో అత్యధిక జనాభా కలిగిన వర్గమని, వారిని చిన్న చూపు చూడటం తగదని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. లంబాడాల సంఖ్య 40–50 లక్షల



వరకు ఉంటుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పోషించారని, వారి వోట్లతోనే విజయం సాధించారని అధికారంలోకి రావడానికి బంజారాలు కీలకపాత్ర గుర్తుచేశారు.

## ప్రభుత్వ విద ను బలోపేతం చేసేందుకు కృషి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మహా :** ప్రభుత్వ విద్య ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కట్టుకాచారం పాఠశాల లో 50 మంది విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ప్లేట్స్, గ్లాసులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్య ఉండాలని అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. విద్యార్థులు విద్యలో ప్రవేట్ కు దీటుగా ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ బడి అభివృద్ధిలో దాతలు పాలుపంచుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సురేష్నాయక్ జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అనంతరం దాత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామదాసు నాయక్, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్, కళ్యాణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మహా :** సర్వాయి పాపన్న సేవలు మరవలేనివి అని శ్రీ కంఠమ హేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ మారగాని వెంకయ్య పేర్కొన్నారు. మండలం లోని పైనంపల్లి లో బుధవారం పాపన్న విగ్రహం వద్ద వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొఘలాయిల దౌర్జన్యాలను ఎదురించి..తెలంగాణ ప్రాంతం ను కాపాడిన వీరుడు అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తి ఆదర్శం అన్నారు. సంఘం నాయకులు ఉసిరికాయల లక్ష్మయ్య, మారగాని వీరబాబు, కలకుంట్ల వెంకటేశ్వర్లు, నరసింహారావు, కొండా రమేష్, ఉపేందర్, సత్యం, మారగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. అదే విధంగా డీసీఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ లో కేంద్రంను చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...రైతులు దళారులను ఆశ్రయించకుండా... కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ నిర్బంధకాండకు వ్యతిరేకంగా నిరసన



**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మహా:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాలు ఆపాలంటూ ఆందోళన చేస్తున్న స్థానిక విద్యార్థులు, సిపిఐ(ఎం) నాయకులపై ప్రభుత్వ అక్రమ అరెస్టులు, లాటీచార్జ్, నిర్బంధకాండకు వ్యతిరేకంగా బుధవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తొలుత పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రదర్శనగా బయలుదేరి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే సెంట్రల్ యూనివర్సిటీ భూములను కమర్షియల్ అవసరాల నిమిత్తం అమ్మాలనుకోవడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అన్నారు.



### ఎల్ఆర్ఎస్ 2020లో తాజా మార్పులు

గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 131, 135 (2020) మరియు 28 (2025)ల ప్రకారం, ఎల్ఆర్ఎస్ 2020 అమలులో రూల్ 8(సి) ను కొత్తగా చేర్చింది. దీని ప్రకారం, 31.03.2025లోపు రెగ్యులరైజేషన్ చార్జీలు లేదా ప్రో-రాటా ఓపెన్ స్పేస్ చార్జీలను చెల్లించిన వారికి 25% రాయితీ వర్తించనుంది. అయితే, గడువు ముగిసిన తర్వాత చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తించదని స్పష్టం చేసింది.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

- రాయితీ గడువు ఏప్రిల్ 30 వరకు
- అనధికృత స్థల విభజనలకు ప్రభుత్వం ఊరట
- 25% రాయితీ గడువు పొడిగింపు
- నకిలీ లేఅవుట్లకు లబ్ది, ప్రభుత్వ తాజా జీవో వివరాలు ఇవే!

**ఖమ్మం - మహా:** తెలంగాణ ప్రభుత్వం అనధిక్ర తంగా విభజించిన స్థలాల లేఅవుట్ల సమస్యను పరిష్కరించేందుకు తీసుకొచ్చిన "లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్" (ఎల్ఆర్ఎస్) 2020పై కీలక నిర్ణ యం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ చెల్లింపులపై 25% రాయితీ పొందేందుకు గడువు మార్చి 31, 2025 తో ముగియగా, తాజాగా విడుదలైన జీవో నం. 182 ద్వారా ఈ గడువును ఏప్రిల్ 30, 2025 వరకు పొడిగించింది. మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఈ మార్పులను అధికారికంగా ప్రకటించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో లబ్ధిదారులకు మరో అవకాశం లభించనుంది.

### డీటీసీపీ నివేదికతో మార్పులు

నగర మరియు గ్రామీణ ప్రణాళికా విభాగం నివేదిక మేరకు ప్రభుత్వం ఈ మార్పులను అంగీకరించింది. అనధికృతంగా అభివృద్ధి చేసిన లేఅవుట్లను చట్టబద్ధం చేసుకునే అవకాశం ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

### ప్రభుత్వ అధికారిక ప్రకటన

ప్రభుత్వ నిర్ణయాన్ని స్పష్టం చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ యం. దాన కిషోర్ ప్రకటన విడుదల చేశారు. ఈ జీవో వెంటనే అమలులోకి వస్తుందని, సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధి పరంగా కీలక నిర్ణయం తీసుకుంది. అనధికృత స్థల విభజనలను క్రమబద్ధీకరించేందుకు ప్రవేశపెట్టిన "లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్" 2020 చట్టంలోని నిబంధనలను సవరించింది. ముఖ్యంగా, ఎల్ఆర్ఎస్ చెల్లింపులపై 25% రాయితీ పొందేందుకు గతంలో నిర్ణయించిన మార్చి 31, 2025 గడువును ఏప్రిల్ 30, 2025 వరకు పొడిగించింది.ఈ విషయంపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %డ% అర్బన్ డెవలప్మెంట్ శాఖ జీవో నం. 182ని ఏప్రిల్ 2, 2025న విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ఎల్ఆర్ఎస్ రుసుములు చెల్లించాల్సిన వారందరికీ మరికొంత సమయం లభించనుంది.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతిపత్రం

**బోనకల్,మహా:** సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కిలారు సురేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గారెంటీలను వెంటనే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి అమలు చేయాలని కోరారు,అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని పరిశ్రమల స్థాపన పేరుతో కార్పొరేట్లకు దార దత్తం చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో మండల స్థాయిలో చేసిన ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి వరకు వ్యాపింప చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్



చేశారు.అనంతరం మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శి,వివిధ ప్రజా సంఘాల బాధ్యులు, శాఖ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహా పత్రిక
ann తెలుగు



# మాజీ ఎమ్మెల్యే వనమా స్థాయిని మించి మాట్లాడుతున్నారు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 02,మహా:** కంచె గచ్చిబౌలిలో అంతర్జాతీయ సంస్థలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఎం రేవంతర్ రెడ్డి ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ అన్నారు. కొంత మంది రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ఇంచు భూమిని సైతం ముట్టుకోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. చుంచుపల్లి మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాల మీద బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం లాగేసుకుంటున్నట్లు దుష్ప్రచారం జరుగుతోందని, వాస్తవాలు ప్రజలకు తెలియాలని స్పష్టం చేశారు. 2004లో 400ఎకరాలను ఐఎంజీ భారత్‌కు అప్పటి ప్రభుత్వం అప్పగించిందని, దానికి బదులుగా అప్పటి ప్రభుత్వం గోపన్‌పల్లిలోని 397 ఎకరాలు హెచ్‌సియూకి ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ఫ్రాడ్ కంపెనీకి ఇచ్చిన భూ ఒప్పందాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఆ సంస్థ కోర్టుకు వెళ్లగా ప్రజల ఆస్తి ప్రజలకే ఉండాలని ప్రభుత్వం పోరాటం చేసిందన్నారు. సిఎం రేవంత్ ప్రభుత్వం కొట్లాడి కేసు గెలిచిందని వెల్లడించారు. బిఆర్ఎస్ నాయకుడు వనమా స్థాయి మరిచి మాట్లాడుతున్నారని, రౌడీలు ఎవరో తెలుసని, అవినీతి, అక్రమాలకు పాల్పడ వాళ్ళ గురించి ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. దళితబంధు పేరిట రాంబంధువుగా మారి అమాయక దళిత ప్రజలను మోసం చేసిన చరిత్ర మీదని విమర్శించారు. కొడుకు అక్రమాలకు కుటుంబాలే బలయ్యాయని, కాంగ్రెస్ భిక్షతోనే నేడు ఈ స్థాయిలో ఉన్నారని మరవకూడదని హితవు పలికారు. సరిగ్గా నాలుగు అడుగులు నడవలేరు, నాలుగు మాటలు మాట్లాడలేని స్థితిలో ఉన్న మనమా సిఎం రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవ చేశారు. ఇక మీద కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవిప్రసన్న, రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, మండే హనుమంతరావు, జిల్లా యువనజ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, నాయకులు సుందర్‌రాజు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధిపై స్పష్టమైన ప్రకటన చేయాలి

**మహా భద్రాచలం:** పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు సమస్యపై కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని,ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంతో,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరామనవమికి భద్రాచలం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కేంద్ర బిజెపి మంత్రులు భద్రాచలం పట్టణ సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. నిరాహార దీక్షను లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణితో ఉన్నదని, గత 10 ఏండ్ల క్రితం పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలం నియోజకవర్గం లోని 4 మండలాలను ఆంధ్రలో కలిపి తీవ్ర అన్యాయం చేసిందని, నేడు భద్రాచలం పట్టణాన్ని పోలవరంలో ముంచేందుకు పోలవరం ఎత్తు పెంచి నిర్మాణం చేసుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతులు ఇచ్చి, నిధులు కేటాయించడం దారుణమని అన్నారు.



# పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం లక్ష్యం

**కామేపల్లి ఏప్రిల్ 2 (మహా):**



తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రత్యేక లక్ష్యం అని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల పరిధిలోని ముచ్చర్ల జాస్తిపల్లి గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మహా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల హామీలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలనకు తెలంగాణ కాంగ్రెస్ పాలన నిలుస్తుందని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని అన్నారు. ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో,తాహసిల్దార్ సుధాకర్,ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ సభ్యులు గబ్రూనాయక్,బావ్ సింగ్,నాయకులు, తోటకూరి శివయ్య,దేవండ్ల రామకృష్ణ, గాడి పల్లి నర్సయ్య పాల్గొన్నారు.

# గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..



**తల్లాడ, ఏప్రిల్, 2( మహా):** కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె గోపిశెట్టి సుస్మిత గ్రూప్1 ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా బుధవారం సుస్మితాను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం అభినందనీయమని, ఉద్యోగం ద్వారా పేద ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, దీవెల కృష్ణయ్య, రాయల రాము, మూకర ప్రసాద్, అడపా అనిల్ చౌదరి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ సన్మానించిన పీఆర్టియూ జిల్లా బాధ్యులు

**తల్లాడ, ఏప్రిల్, 2( మహా):** గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన తల్లాడకు చెందిన చింతా రాహుల్ ను పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు బుధవారం తల్లాడలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పి ఆర్ టియూ కృషి ఫలితంగానే రాహుల్ ఉద్యోగం సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ అమృత కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రత్నకుమార్, రాష్ట్ర సొసైటీ అధ్యక్షులు పి వెంకటేశ్వర రెడ్డి, ఏన్కూరు మండలం పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, కామేపల్లి మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త గోపాలరావు, సీతారాములు, కుసుమ, నాగేశ్వర రావు, చింతకాని మండలం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

**ఖమ్మం - మహా:** ప్రస్తుతం సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు పెరుగు తున్న నేపథ్యంలో, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల విభాగం ఉపాధికారి చి.ఆర్. వి. ఫణీందర్ సూచించారు. బుధ వారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే అంశాలపై ప్రాముఖ్యత నొక్కి చెప్పారు. నేరస్థులు నకిలీ సాంకేతిక అనువర్తనాలు తయారు చేసి, ప్రజలను మోసగించేందుకు కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారని ఆయన హెచ్చరించారు. ము ఖ్యంగా అక్షంతా గేమ్‌ల ద్వారా వినియోగదారులను ప్రలోభపెట్టేందుకు ప్రణాళి కాబద్ధంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. విజయం సాధించినప్పటికీ, మోస పూరిత నిబంధనలను విధించడం వల్ల, ఆర్థిక నష్టం కలిగేలా చేస్తున్నారని చెప్పారు.



# ఆదిలాబాద్ సిసిఐ సిమెంట్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

**ఖమ్మం - మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,మాజీ మంత్రులు జోగు రామన్న, శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావుల నాయకత్వాన మాజీ మంత్రి రామన్న ఆదిలాబాద్ వద్ద నెలకొన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్లాంటును తిరిగి తెరిపించాల్సిన అవసరం గురించి వివరించారు. బాగా వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ను అభివృద్ధి చేసేందుకు గాను అప్పటి కేంద్ర ప్రభుత్వం సీసీఐను నెలకొల్పిందని చెప్పారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 02,మహా:** కొత్తగూడెం బిజెపి ఆధ్వర్యంలో ఈరోజు బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి కార్యక్రమానికి పిఎం విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్, బిజెపి జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు కొదమ సింహం పాండురంగాచార్యులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్ ,జిల్లా అధికార ప్రతినిధి పోలిశెట్టి వెంకటేశ్వర్లు, అసెంబ్లీ కన్వీనర్ టి. నరేంద్రబాబు, ఓబిసి మాజీ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ,సుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, బిజెపి జిల్లా నాయకుడు పెర బోయిన నరసింహ ముదిరాజ్, క్రాంతి ముదిరాజ్, బడే రమేష్, ఎస్. మోహన్ రావు గౌడ్,దార్ల సాంబయ్య గౌడ్, అల్లం అజయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన తహసిల్దార్



**బోనకల్,మహా:** రంజాన్ పర్వదినం రోజున ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఆల్లపాడు గ్రామానికి చెందిన పటాన్ యూసఫ్ ఖాన్,పఠాన్ కరిముల్లా యొక్క కుటుంబ సభ్యులను బుధవారం మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్,ఆర్ఐ మైథిలి లు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు,ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఒకేరోజు ఒకే ఇంట్లో కుటుంబానికి చెందిన ఇద్దరు పెద్ద దిక్కులను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు,కరిముల్లా య్నెక్క కుమారులకు ధైర్యం చెప్పి,మంచిగా చదువుకోవాలని సూచించారు.

## డాన్ బోస్కో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే




**తల్లాడ, ఏప్రిల్, 2( మహా):** తల్లాడ మండలం నందలి పినపాక-అంబేడ్కర్ నగర్ శివారులోని ప్రఖ్యాతి గాంచిన "డాన్ బోస్కో పాఠశాలలో" 58 యు. కె. జి చిన్నారులకు మరియు 51 మంది 5 వ తరగతి విద్యార్థులకు ఘనంగా పట్టభద్ర పూరితమైన మరియు ప్రవేశోత్సవ వేడుకలు కన్నులకు విందుగా జరిగాయి. ఈ మధురమైన సందర్భంలో పైన పేర్కొన్న విద్యార్థులు పట్టభద్ర దుస్తులతో కూడిన నిలువు అంగీనీ, టోపీని మరియు సర్టిఫికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ మరియు రెక్టర్ ఫాదర్ . వై. ప్రదీప్ రెడ్డి, యాజమాన్య గురువులు మరియు బోధక ఉపాధ్యాయులైన ఫాదర్. జోసఫ్ , ఫాదర్ రవి సమక్షంలో సభా ముఖంగా స్వీకరించారు. అన్ని రకాల పరీక్షలలో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు.

## ఇసుక రీచ్ లను పరిశీలించిన మైనింగ్ రెవిన్యూ అధికారులు



బోనకల్, మహా :ఖమ్మం ఆర్డిఓ ఆదేశాల మేరకు మండల పరిధిలోని వైరా ఏరు పరివాహక గ్రామాలైన,బ్రాహ్మణపల్లి రాయన్నపేట కలకోట మోటమర్రి గ్రామాలలో రీచ్ నందు ఇసుక లభ్యత గురించి గల మైనింగ్ ఇన్స్పెక్టర్ సంతోష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి,మండల సర్వేయర్ కృష్ణమూర్తి లు కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వ పనులకు ఇసుక అవసరం మేరకు పరిశీలించినట్లు అధికారులు తెలిపారు.



# సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 02, మహా:** ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని మాచినేని పేట, జూలూరుపాడు గ్రామాల్లో ప్రభుత్వ చౌక దుకాణాల వద్ద ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్వయంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, తహసీల్దార్ స్వాతి బిందు, గ్రామ పంచాయతీల అధికారి తులసిరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్, నాయకులు నున్న రంగారావు వేల్పుల నరసింహారావు, రోకటి సురేష్, సపావట్ నరేష్, మల్లెల నాగేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు, ధారావత్ రాంబాబు, పాపిని జనార్ధన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**మహా భద్రాచలం:** శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను సమన్వయంతో, భాద్యతగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి సంబంధిత శాఖల అధికారుల తరఫున జరుగుతున్న ఏర్పాట్లపై కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75% ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండెంట్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిజాంలకు బుద్ధి చెప్పిన ధీరుడు

- సామాన్యుడి నుండి రాజుగా ఎదిగిన అపూర్వ శౌర్య వీరుడు
- బా జప జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటీశ్వరరావు
- ఖమ్మంలో ఘనంగా పాపన్న 315వ వర్ధంతి
- భాజాపా నాయకుల ఘన నివాళి

**ఖమ్మం - మహా:** తెలంగాణ పోరాట చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన మహనీయుడు, దుర్నీతిపరులపై యుద్ధం చేసి సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. 315 ఏళ్ల క్రితమే సామాన్య ప్రజలకు న్యాయం జరగాలనే తపనతో రాజ్య స్థాపన చేసి పాలించిన తెలంగాణ తొలి స్వతంత్ర పాలకుడిగా ఆయన నిలిచారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతిని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి భాజపా నేతలు ఘనంగా నివాళు లర్పించారు. భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు సమర్పించి, పాపన్న సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ, "సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ మట్టికి గర్వకారణమైన యోధుడు. నిజాంల దోపిడికి వ్యతిరేకంగా తొలి పోరాటం చేసిన ధైర్యశాలి. కేవలం సామాన్యుడు మాత్రమే కాదు, తన ధైర్య సాహసాలతో రాజ్యం స్థాపించి పాలించిన తొలి తెలంగాణ రాజు," అని పేర్కొన్నారు. పల్లెల్లో జన్మించిన సామాన్య కులగీత కార్మికుడిగా జీవితం ప్రారంభించిన పాపన్న, ఒక సంఘటన అతనిలో స్వాతంత్ర్య తపనను రగిలించింది. తనకు వ్యతిరేకంగా జరిగిన అన్యాయాన్ని సహించలేక, స్వీయసైన్యాన్ని ఏర్పాటు చేసుకుని నిజాంలు, దేశీ రాజుల దోపిడికి వ్యతిరేకంగా యుద్ధానికి సిద్ధపడ్డాడు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు నల్లగట్ల ప్రవీణ్ కుమార్, నున్న రవికుమార్, జ్వాల నరసింహారావు, రుద్రగాని మాధవరావు, రేఖ వెంకట సత్యనారాయణ, బోయినపల్లి చంద్రశేఖర్, బెనర్జీ, శ్రీనివాసరావు, తొడుపునూరి రవీందర్, భూక్య నాయక్, కుమిలి శ్రీనివాస్, జ్యోతుల యుగంధర్, రవి రాథోడ్, నెల్లూరి బెనర్జీ, ఆచంటి కోటేశ్వరరావు, గంట్ల లక్ష్మారెడ్డి, ఉరవకొండ ఖాదర్, భూక్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలి

తన సైన్యంతోనే 33 రాజ్యాలను స్థాపించి పరిపాలించిన పాపన్న, ప్రజలకు న్యాయ పరిరక్షణ కల్పించేందుకు ఎంతో శ్రమించారు. ఆయన పరిపాలనలో సామాన్యులకు భద్రత, సమానత్వం, న్యాయం సిద్ధించాయి. నిజాంల దోపిడిని అడ్డుకున్న మొట్టమొదటి నాయకుడిగా తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాడు.సర్దార్ సర్వాయి పాపన్న నిజమైన తెలంగాణ వీరుడు అని ప్రశంసించారు. "తెలంగాణ యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలి. ధైర్యసాహసాలతో అన్యాయాన్ని ఎదిరించే మనోభావాన్ని పెంపొందించుకోవాలి," అని సూచించారు. సమాజంలో శోషితుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడిన యోధుడు పాపన్న. అత్యంత సామాన్య స్థితి నుండి రాజుగా ఎదిగి, అనేక కాలాల పాటు ప్రజల గుండెల్లో నిలిచిన స్ఫూర్తిదాయక నేత. సర్వాయి పాపన్న సేవలు, వీరత్వం తరతరాలకు ఆదర్శంగా నిలిచిపోతాయని భాజపా నాయకులు తెలిపారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్లో సిఎంఓగా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 02, మహా:** ఆర్‌జి-1 ఏరియా హాస్పిటల్లో ఏసిఎంఓ గా పనిచేస్తూ ఇటీవల సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా నియామకమైన డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ బుధవారం , కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్లో సిఎంఓ ఛాంబర్లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసిఎంఓ ఎం.ఉష, డివై.సిఎంఓ జి.సునీల, డాక్టర్లు, సిఎంఓఏఐ ప్రతినిధులు, అధికారులు మరియు మెయిన్ హాస్పిటల్ సిబ్బంది, యూనియన్ నాయకులు డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న మధిర ఆర్టీసీ కండక్టర్



**మధిర ఏప్రిల్ 2 మహా:** బస్సులో పర్సు మర్చిపోయిన వ్యక్తికి ఫోన్ చేసి తిరిగి పర్సు నగదు అప్పగించిన సంఘటన మధిర ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది మధిర డిపోకి చెందిన టీఎస్04యుబి0369 పల్లెవెలుగు బస్సు విజయవాడ నుండి మధిర వస్తుండగా అల్లూరి వెంకట కృష్ణ రావు అనే ప్రయాణికుడు ఎర్రుపాలెం నుండి మధిర కు ప్రయాణం చేస్తూ తన యొక్క పర్సు ను బస్సులో మర్చిపోయి తన స్టేజి వద్ద దిగి వెళ్ళిపోయాడు. బస్సు బస్టాండ్ కి వచ్చిన తర్వాత పర్సు బస్సు లో పడి ఉండడం గమనించిన కండక్టర్ రాధిక పర్సు చూడగా అందులో 10,500 /- ఉనట్లు గమనించి అందులో వ్యక్తికి సంబంధించిన ఫోన్ నెంబర్ ఉండటంతో ప్రయాణికుడి కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి డిపో అధికారుల సమక్షంలో లో ప్రయాణికుడుకి ఆ పర్సు నగదు అందజేయడం జరిగింది. పోయిన పర్సు ను అందజేసినందుకు కండక్టర్ కి మరియు డిపో మేనేజర్ కి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## వెనకబడ్డ వారిని ముందు వరసకు తీసుకరావాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 మహా :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల ను ప్రాథమిక విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మిబాయి బుధవారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న ఏ.ఐ. విద్య తీరు ను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... చదువులో వెనకబడ్డ విద్యార్థులను ఈ విద్య ద్వారా ముందు వరసకు తీసుకరావాలని సూచించారు. విద్యార్థులు ఎఫ్.ఎల్.ఎన్. లో చదవటం, వ్రాయటం దారాళంగా వచ్చేలా ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సింగారెడ్డిపాలెం ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 800 కేజీలు గోటి తలంబ్రాలు సమర్పణ



**మహా భద్రాచలం:** ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా, అచ్యుతాపురం గ్రామానికి చెందిన శ్రీరామ భక్తులు వరుసగా 14 వ సారి 800 కేజీలు గోటి తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. కళ్యాణం అప్పారావు ఆధ్వర్యంలో వందలాదిమంది భక్త బృందం గోటితో వలిచిన బియ్యాన్ని శిరస్సు పై ధరించి గిరి ప్రదక్షిణ గావించి బియ్యాన్ని రామాలయం అధికారులకు అందజేశారు. గత సంవత్సరం జూన్ మాసంలో తలంబ్రాలకు ఉపయోగించే వడ్లు తీసుకుని వచ్చి భద్రాద్రి రామయ్య అనుజ్ఞ పొంది భక్తి ప్రపత్తులతోనాటారు. పంట ద్వారా వచ్చిన వడ్లు ఐదు రాష్ట్రాలలోని శ్రీరామ భక్తుల ద్వారా గోటితో వలిపించిన అనంతరం బుధవారం స్వామి వారికి సమర్పించారు. కాగా ఇదే భక్త బృందం ఇప్పటివరకు ఆంధ్ర లోని ఒంటి మిట్ట రామాలయంలో జరిగే కళ్యాణానికి 7 సార్లు, అయోధ్య రామునికి మూడు సార్లు గోటి తలంబ్రాలు సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.